

# గట్టిపువ్వు

- బోయిన భాస్కర్

"ఏమాయే సీతమ్మ ఏం జేత్తన్నవ్ పొయ్యివద్ద పనిలో వున్న సీతమ్మను పలకరిస్తూ వచ్చేడు రాజయ్య.

"గిన్నన్ని బియ్యం పొయ్యి మీద బెట్టి గిట్లకూసున్న. గా గడాంచె (చిన్నమంచం) వంచుకొని కూసోరాదూ .. అని ఆరిపోయిన పొయ్యిని ఊదసాగింది సీతమ్మ.

"ఏం రా రామ. ఎప్పుడు పండు కునుడేనా .. జరంత లేసి కూసుంటేంబాయ్ !' గడాంచ వాల్చుకుని కూర్చుంటూ ఆ పక్కనే మంచంలో పడుకున్న రాముడిని పలకరించేడు రాజయ్య. రాజయ్య తనింటికి రావడమే మంటగావుంది. రాముడికి పైగా కుళ్ళబొడిచే ఆ మాటలు యింకింత కోపాన్ని తెప్పించాయి. అయినా తమాయించుకుంటూ - "ఏం జెయ్యాలన్నా ! పన్నా, కూసున్నా పీనుగ లెక్కనే గదనే ..."అంటూ మంచం పట్టెల ఆసరాతో లేచి కూర్చున్నాడు.

"ఏమాయే పిల్లా ! యియ్యాల్ల ఏం పనికి బోయినావ్? జరంతగా కొరకాస్ (అగ్గివున్న కట్టె) యిటియ్యి ..." జేబులోంచి బీడిని తీసి కొసను నలుస్తూ అన్నాడు రాజయ్య.

"గా పెద్ద పటేండ్లకు నాటెయ్యబోయిన అబ్బబ్బా. వంతుల పని జెప్పి వంగదోలింద్రనుకో". పొయ్యిలోని ఓ కొర్‌కాస్‌ను తెచ్చి రాజయ్యకిస్తూ అంది సీతమ్మ.

> వ్యామోహం వంచన కన్నా నీచమైంది. దాని తాలూకు బలపాటం మనసులో తిష్ఠవేసి ఆలోచన మీద ఆధిపత్యం వహించి, దాన్ని పొందాలనే కోరిక ఎదలో బలపడిందంటే మనిషి ఎంత నీచానికైనా ఒడిగడతాడు. ఎంతటికైనా తెగిస్తాడు. ఎంతటి తెలివినైనా ఉపయోగిస్తాడు. అంతగా తెములుకోకుండా చేస్తుంది వ్యామోహం"

బీడీని వెలిగించుకొని కొరకాన్ని ఆమెకిస్తూ - "ఏం రా బీడిగిట్లగావాల్నా !" అడిగేడు రామున్ని.

"అఁ ఓటియ్యీ ..." అంటూ చేతిని చాపాడు రాముడు.

"గుడ్డి సంతకు తోడు యింక బీడిదాగుడు గూడనా .. బంజేసినంక మళ్ళే మల్వాటు. నువ్వియ్యకు బావ తెలందాక కస్కుకస్కుమని ఒక్కటే దగ్గుడు". రాజయ్యను వారించబోయింది సీతమ్మ.

"పోనీ లేవే - ఏదో యింతంత ఉప్పసబోతది ల్యాకుంటే (లేకుంటే) ఎంతసేపని వాడికి వాడే పునుక్కుంటడు". అని ఓ బీడిని అంటు బెట్టి రాముడికి అందించేడు.

"అది కాదు బావ యివ్వటికే కండ్లుబోయి గుడ్డొడై మంచాల్నే సావవట్టే ! ఈ అడ్డమైన బీడీలు తాగి తాగి మళ్ళేదన్న రోగం మోపైతే ఎట్లా ... ! యి వారికే గాచారం సాలక సత్తాంటే, గతిలేని దాన్కి తోడు ఎతే' అన్నట్టు యిదోటా మళ్ళా ...."

మొగుడి మీద కాస్త చిరాకు పడింది సీతమ్మ.

పరాయి మగవాడి ముందు తనని తీసేసినట్లుగా మాట్లాడుతోన్న భార్య తీరుకు నరాలు బిగుసుకున్నాయి. రాముడ్కి. కానీ, తను ఏమి చేయలేననే నిస్సహాయత గుర్తొచ్చి శూన్య గోళాలైన కళ్ళని శూన్యంలోకే సారించాడు.

"ఎంత బంజేసినా అల్వాటైన ప్రాణం గదా ... అప్పుడప్పుడు కొట్టుకుంటుంది." పొయ్యిని ఊదుతోన్న సీతమ్మ నడుమొంపుల కేసి కసిగా చూస్తూ అన్నాడు రాజయ్య.

"ఏమల్వాటో ఏమో గానీ యియ్యాల్ల అక్కగిన ఏం పనికి బోయింది". పొయ్యిలోని కట్టెల్ని సర్దుతూ అంది.

"ఏం పనున్నది. తింటుంది. పంటంది ...." చివరి పదాన్ని ఒత్తి పలుకుతూ వంగోని గంజి వొంపుతోంటే, పైట చెంగు చెదిరిపోయి అస్పష్టంగా కనిపించే సీతమ్మ గుండెలకేసి తమకంగా చూస్తూ అన్నాడు రాజయ్య. అలా చూస్తుంటే అతని మనసంతా లుంగలు చుట్టుకు పోసాగింది. అప్రయత్నంగా క్రింది పెదిమని కసిగా కొరుకున్నాడు.

"నువ్ పంటలేవా. నీ లెక్కనే అది" గంజొంపిన అన్నం గంజును పొయ్యిమీద పెడ్తూ అంది సీతమ్మ.

"అది పంటే తెల్లార్తది గానీ, నేను పంటే తెల్లార్తుందా.. అయినా నన్ను పండనిచ్చేటో ల్లేవల్లా ... ఏగి లేచిందంటే ఎద్దుముడ్డి పొడుచుకుంట పనికి వురుకుడేనాయో !" వంట పనిలో పడి అటూ యిటూ మెదులుతోంటే కదిలే ఆమె అవయవ సంపదల మీదే తదేక దృష్టిని సారించి అన్నాడు రాజయ్య. అతని ద్వందార్థపు మాటలు రాముడి హృదయాన్ని శూలాల్లా గుచ్చుకుంటోంటే - మరుగుతున్న లావాలా మౌనంగా వున్నాడతను.

"ఉంటే పన్నానడుత్తది గానీ, లేకుంటే కష్టం జేసుకోపోతే ఎల్లుతదా మనసొంటోళ్ళకు ....." దేనికోసమో లోనికి పోతూ అంది సీతమ్మ. ఆమే అలా వెలుతోంటే లయగా కదిలే, ఆమే వెనకాల్నే.. ఆరాటంగా చూస్తూ మెలికలు తిరిగి పోసాగాడు రాజయ్య.

సీతమ్మ తనకు అనుకువగా మాట్లాడే తీరును, కళ్ళల్లో కదలాడే ఆమె అందాల తీరును చూస్తోంటే అతని మనసు అతన్నే నిలువనీయకుండా చేస్తోంది. ఆశతో తనకు తానే ఏదో ఊహించుకొంటూ పరవశించి పోసాగాడు. కానీ, అదేమి తెలియని సీతమ్మ తన పనిలో లీనమై తనదైన ధోరణిలో మాట్లాడుతూనే వుంది.

రాజయ్య ద్వందార్థపు మాటలు, అందుకు తగుదునమ్మా అన్నట్టు భార్య మాట్లాడే తీరు ఏమాత్రం నచ్చని రాముడు చేతగాని వాడిలా వుండిపోయి, అప్పుడప్పుడు వారి సంభాషణలో లీనమవ్వసాగేడు.

రాముడు, రాజయ్య చిన్నప్పటి నుండి వ్యవసాయ పనుల్లో, కూలీ పనుల్లో జోడీగా వుంటూ స్నేహాన్ని పెంచుకుంటూ రాసాగారు. సీతమ్మ రాముడికి భార్యగా వచ్చే నాటికి రాజయ్య ఒక బిడ్డకు తండ్రి. అతను స్వతహాగా స్త్రీలోలుడు కాకపోయినా సీతమ్మను చూసిన తొలి క్షణంలోనే అతనిలో ఏదో లాంటి చలనం బయలుదేరింది.

పసిమి పచ్చరంగులో చందనం రంగరించిన మేని ఛాయ, కవ్వించే కళ్ళు, మత్తులో తేలించే నవ్వు, ఆ నవ్వుల్లో నిత్యం పూచే సిగ్గుల పువ్వులు, జానపదం నిండిన పలుకు, మితిమీరని అవయవ అందాల పొందికలు సీతమ్మలోని ప్రత్యేకతలు. అలాంటామెను ఏ మగాడైనా ఒక సారి

## ఆహ్వానం చందాదారులకు పాఠకులకు,

నమస్కారం - పత్రిక నడపడంలో ఉన్న కష్ట నష్టాలు మీకు తెలిసినవే. మేం క్రొత్తగా చెప్పనక్కరలేదు. 'ఆహ్వానం' వంటి పత్రిక ఆగిపోకుండా రావాలంటే అభిమాన పాఠకుల అండదండలెంతో అవసరం. ప్రతి ఆహ్వానం పాఠకుడు తన పరిధిలో కనీసం అయిదుగురినైనా చందాదారులుగా చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. మంచి పత్రికను నిలబెట్టుకోవల్సిన బాధ్యత మీకుందని సవినయంగా గుర్తు చేస్తున్నాం. దయచేసి పత్రిక అభివృద్ధికి సహకరించి చందాదారుల్ని చేర్పించవలసిందిగా కోరుతున్నాం.

– ఎడిటర్

చూశాడంటే ఎంతటి అపర ప్రవరాఖ్యుడైన తిరిగి చూడాల్సిందే. ఆడవాళ్ళకే అసూయ కల్గించేంతటి అందం సీతమ్మది. "లేని వాళ్ళ యిళ్ళల్లో పడి 'గడ్డి పువ్వ'య్యిందే గానీ, ఉన్నోళ్ళ యిళ్ళల్లో పడితే తీర్చిదిద్దిన మేలిమి పారిజాతం" అని ఆ వూరి కుర్రకారంతా సీతమ్మకు సర్టిఫికెటిచ్చారు. అందుకే రాజయ్య.అసంకల్పిక ఆరాటం, లేనిపోని అలజడి చెలరేగసాగాయి. దాని స్థానేఎప్పుడూకలగని 'ఆ' పరాలోచనకు భయం అతన్ని నిలువునా వణికించింది. పైగా కూలీ పనుల్లో తనకు సహచరునిగా తోడుగా మెదిలిన రాముడికి తను అన్యాయం చేయబోతున్నాననే ఓలాంటి సెంటిమెంట్ గిల్టీక్కూడా లోనయ్యాడు కానీ,


"వ్యామోహం వంచన కన్నా నీచమైంది. దాని తాలుకు బులపాటం మనసులో తిష్టవేసి ఆలోచన మీద ఆధిపత్యం వహించి, దాన్ని పొందాలనే కోరిక ఎదలో బలపడిందంటే. మనిషి ఎంతటి నీచానికైనా ఒడిగడతాడు. ఎంతటికైనా తెగిస్తాడు. ఎంతటి తెలివినైనా ఉపయోగిస్తాడు. అంతగా తెములుకోకుండా చేస్తుంది వ్యామోహం".

సరిగ్గా యిటువంటి పరిస్థితిలోనే నానసాగేడు రాజయ్య. యిక్కడ అతను నీచానికి దిగజారలేని, తెగింపును. తెచ్చుకోలేని నిస్సహాయతస్థితి అతనిది. కానీ, కక్కలేని ఉండముద్దలా వ్యామోహపు తాలుకు వాంఛ అతన్ని మెలిపెడుతోంటే రాముడికి అనుమానం రాకుండా, బయట తన పేరు పతనం కాకుండా సీతమ్మను మనసును ఆకర్షించి తన కుతి తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకే యిది వరకంటే ఎక్కువగా రాముడితో చెలిమిని పెంచుకుంటూ, వాళ్లింటికి రాకపోకల్ని పెంచుకుంటూ సీతమ్మతో మాటలు కలప ప్రయత్నించేవాడు. పరాయి మగాళ్ళతో మాట్లాడాలంటే సిగ్గో, అయిష్టతో లేక ఇంకేదో గానీ మగాళ్ళెవరితో మాట్లాడేది క్కాదు సీతమ్మ. కానీ, రాజయ్య పడి పడి మాట్లాడుతోంటే యిక తప్పని సరైనప్పుడు ఆఁఊఁ అని మాత్రం అనగలిగేది.

కాలగమనంలో రాజయ్య యింకో బిడ్డకు తండ్రయ్యేడు. అయినా అతని ఆలోచన మాత్రం సీతమ్మ మీది నుండి చెక్కుచెదరలేదు. అలాగని సీతమ్మతో చనువును కూడా సంపాదించలేదు. (ఆ అవకాశం సీతమ్మే యివ్వలేదంటేనే బాగుంటుందేమో!) సీతమ్మను తనవైపు ఆకర్షించుకోవడానికి రాజయ్య చేసే ప్రయత్నాలన్నీ బెడిసి కొడుతుండడంతో అతనిలో కోరిక చావలేదు. "తన అదృష్టం బాగుండి సీతమ్మను పొందే 'ఆ' భాగ్యం తన నుదుట రాసి వుంటే ఎలాగైనా జరుగుతుంది". అన్న భ్రమలో భారంగా రోజుల్ని ఈడ్చుకురాసాగేడు. యింతలో అనుకోకుండా ఓ ఉపద్రవం ఉప్పెనలా వచ్చి పడింది. బావి పనికి పోయిన రాముడికి, అతని అజాగ్రత్తవల్లే తలకి బలమైన దెబ్బ తగిలింది. ఆ దెబ్బ వల్ల కంటి నరాలు బలహీనమై అతని చూపు పోయింది. ఎన్ని హాస్పటల్స్ తిరిగినా పోయిన దృష్టిని తిరిగి తెచ్చుకోలేకపోయాడు. అలాంటి స్థితిలో రాముడికి చేదోడు వాదోడుగా వుంటూ తన వంతు సహాయాన్ని నిస్వార్థంగా అందించాడు రాజయ్య. అనుకోని ఆ ఘాతానికి నిలువునా కుంగిపోయిన సీతమ్మకు పెద్ద దిక్కుగా వుండి ఓదార్చాడు.

తన వాళ్ళు ఎవరూ లేకున్నా, ఉన్న వాళ్ళల్లో ఎవరూ రాకున్నా అన్నింట్లో తనే అయి ఆదుకున్న రాజయ్య 'మా' వాడే అన్న ఒక మంచి అభిమానం ఏర్పడింది సీతమ్మకు. ఆ నమ్మకంతోనే అతన్ని తమ ఆత్మీయుడిగా ఆదరించసాగింది. రాజయ్యకు సీతమ్మ మీద ఒకలాంటి కోరిక వున్నా, యిన్నాల్లు తనతో ఒక సోదరునిగా మెదిలిన రాముడికి ఏక్‌దమ్‌నా కళ్ళు పోయే సరికి చాలా బాధపడ్డాడు. యింత చిన్న వయసులో అంతటి విషాదానికి గురైన సీతమ్మను చూస్తే నిజంగా జాలేసిందతనికి, కానీ, రోజులు గడుస్తోంటే ఆ జాలి అట్టే నిలువలేదు. కళ్ళు లేని రాముడి వల్ల నిర్దాక్షిణ్యంగా ఆమె జీవితం ముద్దూ మురిపెం లేకుండా ముకుళించుకుపోతుందనే భావన అతనిలో జనించింది. ఆ లోటును తను తీర్చాలనే ఆలోచన బలీయమైంది. (యిక్కడ అతని ఆలోచనలోనే స్వార్థం వుంది.) అంతే - అమెనెలాగైనా తన దారిలోకి తెచ్చుకోవాలనే ఆరాటంతో తన మీదున్న అభిమానాన్ని కాస్త ఆకర్షణలోకి దింపాలని తాపత్రయ పడసాగేడు. అతని తాపత్రయాన్ని గమనించిన రాముడు, యిప్పటి వరకులా రాజయ్య తన ఆప్తమిత్రుడే అన్న నిజాన్ని - అతని వ్యక్తిత్వాన్ని అంతగా ఉన్నతీకరించుకోలేక పోసాగేడు. పైగా రాను రాను తనతో సంభాషణను తగ్గించి తన భార్యతో నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడే అతని మీద ఏదో అనుమానం కలుగసాగింది. ఆ అనుమానాన్ని బలపరుస్తున్నట్లుగా సీతమ్మ కూడా నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడుతోంటే ఒళ్లంత కారం పూసినట్లుగా మండిపడి పోసాగేడు. కానీ, కళ్ళులేని తన హీన స్థితి గుర్తొచ్చి ఏమి చేయలేక "వారిరువురి వ్యవహారం యింకెంత వరకు పోతుందో అదికూడా చూద్దాం" అనుకుని వారిలో మెదులుతూ రాసాగేడు.

"ఏమాయే పిల్లా ... యికనేను పోవాల్నా". ఎన్నడూ గింత బువ్వన్న పెట్టపోతివి." దీపాన్ని ముట్టిస్తోన్న సీతమ్మను చూస్తూ అన్నాడు రాజయ్య.



అతనలా ఒక్కొక్క పదాన్ని ఒత్తొత్తి పలుకుతోంటే కోపంతో రాముడికి ఒళ్లంత రోమాంచితమవసాగింది. దాదాపు రెండు మ్హూడు గంటల నుండి పరాయి వాడి పెళ్ళాంతో మాట్లాడడం తప్పని తెలుసుకోలేక పోతున్న రాజయ్యను - "అరేయ్. నీ పెళ్ళాంతో గింతసేపెవడన్న మాట్లాడుతే నువ్వూ. కుంటావ్‌రా" అని గొంతెత్తి అరిచి వాస్తవాన్ని వాడికి గుర్తు చేయాలనిపించింది. కానీ, విధిలేక లోలోనే కసిపోసాగేడు. తను కష్టాల్లో వున్నప్పుడు అలా అనిపించకపోయినా యిప్పుడతని మనసులో ఏవేవో ఊహలు, అనుమానాలు మెదులుతోంటే ఉండలేకపోతున్నాడు.

"అయ్యయ్యో గల్లున వడితివి. నేనేమన్న పెట్టనంటినా... అయినా నువు బిరియాని మెతుకులు తినెటోడివి మా నూకల బువ్వదింటవా .... !"ఎత్తి పొడుపుగా అంది సీతమ్మ. అసలే రాజయ్య మాటలకు ఉడుకెత్తి పోతుంటే తానా అంటే తందానా అనే భార్య మీద యింకింత మండసాగింది రాముడికి.

"నూకల బువ్వో గీకల బువ్వో నువ్వెయ్యందే నేను తినాల్నా.... !" లోన రగిలే ఉబలాటంతో అన్నాడు రాజయ్య.

"అయిందానికి తిందురా ..." అని కడిగిన కంచాల్ని పక్కన బెట్టి నీళ్ళ చెంబుని అందివ్వబోయింది.

"యిప్పుడెందుగానీ -యాల్లచ్చినప్పుడు నేను అడిగి తింట ... మీరుతినుండ్రినేబోతున్న - " అని లేచి యింటివైపు దారి తీసాడు రాజయ్య. పీడ విరగడైనట్లుగా గాఢంగా నిట్టూర్చాడు రాముడు.

"నువు కడుక్కో ... " నీళ్ళ చెంబును రాముడి చేతిలో కుక్కి వడ్డించడానికెళ్ళింది సీతమ్మ.

"ఏం కూరండినవే ..." గారంగా అడిగాడు రాముడు.

తునుకలండిన తింటవా .... ! కానీ కట్టం లేదాయే కూరలాంచేలత్తయ్". ఈసడించుకుంది సీతమ్మ.

"ఏందే - గట్ల గరానికి రావద్దివో ..." యింతకు ముందు రాజయ్యతో నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడిన సీతమ్మకు, యిప్పుడు తనతో మాట్లాడుతోన్న సీతమ్మకు మధ్య ఏదో భేదం కనబడుతోంటే తనలో తనే కుమిలిపోతూ అన్నాడు.

"యిండ్ల గరానికొచ్చుడేమున్నది. మన సంసారం సంగతినీకు దెల్వనట్టూ ... నిన్ను గాదని నేనేందో తింటునట్టూ ... యిప్పటిదాక పచ్చిపులుసు సేత్తన్నని రాజయ్య బావతో సెప్పంగా యిన్లేదా ..! అంటూ అన్నం పళ్ళేన్ని రాముడి చేతిలో పెట్టి తనూ తినసాగింది. తనను ఏమన్నా పర్వాలేదు గానీ, మళ్ళీ మధ్యలో ఆ రాజాగాడి పేరు ఎత్తే సరికి రాముడికి అరికాలి మంట నెత్తికెక్కింది. యిక ఆ సంభాషణ పొడిగించడం యిష్టం లేక ఏదో తిన్నానన్నట్లుగా తిని మంచంపై వాలాడు. అతడు పడు కున్నాడేగానీ, అతని మనసంతా ఏదేదో ఊహిస్తూ అనుమానపు దొంతరల్లో తిరుగాడ సాగేడు.

తనూ తిని అన్ని సర్దేసి గడాంచ వాల్చుకుని ఒరిగింది సీతమ్మ. పుచ్చపువ్వులాంటి వెన్నెల నిండుగా పరిమళిస్తోంది. ఆ వెన్నెల పరిమళాన్నే తమకంతో ఆఘ్రాణిస్తూ రాజయ్య రాక కోసం ఎదురు చూస్తోంది సీతమ్మ. రాజయ్య తలపుల్లో కొస్తేనే ఆమె ఒళ్ళంతా గిలిగింతలతో పులకించి పోసాగింది. అతడి కౌగిలిలో కరిగి పోవాలనే కాంక్షతో ఆమె అవయవ సంపదలన్నీ ఆత్రంతో బిర్రబిగుసుకు పోసాగాయి.

విరహంలో ఆమె తనువూ, మనసు అలల్లాడిపోతోంటే అప్పుడు వచ్చాడు రాజయ్య. అతను రావడంతోనే లేడి పిల్లలా చెంగున ఎగిరి అతన్ని అమాంతం చుట్టేసింది. ప్రక్క మంచంలో పడుకుని భర్త గమనిస్తాడేమోనన్న భయం కూడా ఆమెకు కలగలేదంటే, "అతడు గుడ్డివాడు తమ్మని చూడలేడు" అన్న నమ్మకం కాబోలు ఆమె ఆ విచ్చల విడి తనానికి సంకెళ్ళు వేయకుండా చేస్తోంది.

తన కౌగిలిలో బందీఅయిన సీతమ్మను అందిన చోటల్లా అదిమేస్తూ గుసగుసగా ఏదేదో గొణుగుతూ వెన్నెల పడని చీకట్లోకి తీసుకెళ్ళాడు.

తియ్యని మూలుగులు, వెచ్చని

## అఖిల భారత సంగీత సమారోహ్

స్త్రీ -96, అఖిలభారత మహిళా సంగీత సమారోహ భోపాల్‌లో ఇటీవల జరిగింది. నాగపూర్ లోని ధక్షిణ మధ్య ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రం, భారత్ భవన్ సంయుక్తంగా ఈ సంగీతోత్సవాన్ని నిర్వహించాయి. ప్రముఖ సంగీత విద్వాంసురాళ్ళు, నాట్య విదుషీమణులు ఈ సంగీత సమారోహ లో పాల్గొన్నారు.

–పల్లవి

★ కొందరు స్త్రీలు (పురుషులు కూడా) ఏదో తెలీనివి, ఎన్నడో మరిచిపోయినవి, కొంచంగా స్ఫురణకు వచ్చి బాధపెట్టేవి, ఏవో సంబంధాలని అందాలనీ తపించి మరపురాని బాధని కలిగిస్తారు.

★ స్త్రీ ఎంతసేపటికీ తన ఆనందాన్ని దూరంగా దాచుకుని, ప్రేమ వుందికదా అని సంతోషిస్తుంది. పురుషుడు మీద పురకాలనుకుంటాడు.

– చలం

నిట్టూర్పులు ఆ ప్రశాంత వాతావరణాన్ని రెచ్చగొడుతూ మేల్కొల్పుతున్నాయి. రెండు నగ్న శరీరాలు లోకం తెలియని మైమరుపుతో 'కామకేళి'ని ఆరంభించాయి.

అప్పటి నుండే ఏవో అడుగుల సవ్వడిని, గుస గుసలు వినికిడి చేస్తూ, యిప్పుడు ఓ వైపు నుండి వినవచ్చే మూలుగుల్ని, శబ్దాల్ని పై వాటితో క్రోడీకరిస్తోంటే జరగరానిదేదో జరుగుతోందన్న అనుమానం రాముడిలో బయలుదేరింది. అప్రయత్నంగా పక్కనున్న గడాంచ మీదికి చేతిని చాపాడు. అందులో సీతమ్మ తాకలేదు. అంతే - అతని నరాలు చప్పున చల్లబడ్డాయి. నమ్మకం నీరు గారిపోయింది. అగ్ని లాంటి కోపం అతన్ని నిలువునా ఆవహించింది. యిక ఆగలేక మంచంలోంచి లేచి కర్ర ఆసరాతో, వారి కామపు అరుపుల్ని పసిగడ్తూ వెళ్ళి "రేయ్" అంటూ కోపంతో రగిలిపోతూ చేతిలోని కర్రను అమాంతం వారి మీద మోపాడు.

"ఏమయ్యా .. ఏమయిందయ్యా .. !" అంటూ రాముడిని కుదిపింది సీతమ్మ. కలలోంచి దిగ్గున కళ్ళు తెరిచాడు రాముడు. పక్కనే వున్న సీతమ్మ "ఏందయ్యా .. కలగిన గన్నవా ! గంతగన మర్తివి." ఆందోళన నిండిన భర్త ముఖాన్నే చూస్తూ అంది.

"అఁ .... ఏదో పీడకల. నువ్వెల్లి పడుకపో !" తడారిన గొంతుతో అన్నాడు.

సీతమ్మ వెళ్ళి పడుకుంది. రాముడు దీర్ఘాలోచనల్లోకి వెళ్లాడు.

"ఈ కలే నిజమైతే .... ? ఏం చేయడం. సమాధానం లేదు. అలా జరిగితే భరించడం సాధ్యం కావద్దూ ... ? భరించక యింకేం చేయడం. సమాధానం శూన్యం అలా చేయవద్దని ఆమెకు చెబితే ...?-అందుకు నా యిష్టమంటే ... ? సమాధానం లేదు. అయితే ఈ సమస్యకు పరిష్కారం. ఏం లేదు ఆమే యిష్టంతో రాజీపడి ఈ పరిస్థితుల్లో అయింత తోడును కోల్పోకుండా జాగ్రత్త పడడమే !" ఆత్మ అంతరాత్మల సంఘర్షణలో రకరకాలుగా ఆలోచించి ధృఢంగా ఓ నిర్ణయానికొచ్చాడు.

"సీతమ్మ తన యిష్టం వచ్చినట్లుగా ఏదైనా చేయనీ, అందుకు నేను అడ్డు చెప్పనూ ఆంక్షలు గీయనూ - కానీ, నన్నీ స్థితిలో వదిలేసి ఎక్కడికి వెళ్ళొద్దు. అలా వెళ్ళకుండా వుండాలంటే తన స్వార్థం కోసం ఆమెకు స్వేచ్ఛను కలిగించాలి" అని నిశ్చయించు కున్నాడు.

తనకు తానే ఏదేదో ఊహించుకుని అల్లిబిల్లి అనుమానపు ఆలోచనలకు ఆనకట్టలు వేసి సర్దుకుంటున్నాడే గానీ, అనవసరంగా అన్నీ తనే ఆలోచిస్తున్నానని ఒక్క క్షణం కూడా స్థిరంగా ఆలోచించలేక పోతున్నాడతను.

★ ★ ★

రాత్రి సమయం పది గంటలు. రాజయ్య పడుకున్నాడేగానీ, అతనిమనసంతా సీతమ్మ చుట్టే తిరుగుతోంది. కనిపించి కనిపించని ఆమె అందాలు కళ్ళముందు కదులుతూ కలవర పెడుతున్నాయతన్ని. పైగా కల్లు తాలుకు నిషా అతని కళ్లల్లో కదలాడే సీతమ్మ అందాల్ని బలవంతంగానైన జుర్రుకోమని మనసుని రెచ్చగొడుతోంది.

అంతే -ఒక్క ఉదుటున లేచి సీతమ్మ యింటివైపు సాగాడు. భయంతో కాళ్ళు వణుకుతున్నా, కల్లు నిషా ధైర్యాన్ని నూరి పోస్తోంటే సీతమ్మ యింటి ముందు నిల్చుని "రాముడు ...." అని పిలిచాడు.

ఆ పిలుపుకి "ఎవ్వలదీ ... " అంటూ గడాంచంలోంచి దిగ్గున లేచింది సీతమ్మ.

"నేనేనే రాజయ్యని..." అంటూ సందిట్లో కొచ్చాడు రాజయ్య.

"నువ్వా - నేనెవ్వలో అనుకున్న. ఏంది మరీ ఎన్నల్లేంది గిరాక్తి రచ్చినవ్ !" అతన్ని కూర్చోమన్నట్టుగా తను గడాంచలోంచి లేచి కింద కూర్చుంటూ అంది.

"అఁ ఏం లేదు. గాద జరంత పనుండిబోయిన అట్లనే మిమ్మల్ని మందలిచ్చి పోదమని వచ్చిన తిన్నరా ....? రాముడి సప్పుడలేదేంది. పన్నడా ...!" గడాంచలో కూర్చుంటూ అన్నాడు.

"పన్నట్టున్నది గదా !" రాముడి గురకను బట్టి చెపుతూ -" మీరు తిన్నరా ?" అని అడిగింది.

"అఁ.. ఏం తినుడో ఏమోనే ...! హాఁ ... హా ... వ్వా !" అంటూ నిట్టూర్పుగా ఆవలించేడు. ఆ ఆవలింపుకి కల్లువాసన గుప్పున సీతమ్మ నాసికను చేరింది. ఆ వాసనను భరించలేనట్టుగా "తూ .... ఏందయ్యా కల్లుగీన తాగినవా ! అబ్బ ... ఎంత కంపు వాసన. "పైట చెంగును ముక్కున పెట్టుకుంటూ అంది.

ఈ రోజు ఎట్లైనా తన మనసులోని కోరికను ఆమెకు చెప్పాలనుకున్న రాజయ్యకు, ఆమె మాట్లాడే తీరు చిన్న ఆసరాగా అనిపించి "ఏం చెయ్యమంటావ్, బాధకు యిరుగుడు తాగుడే కదా ! అందుకే తాగిన". అని సానుభూతిని పొందే చిన్ని బాణాన్ని వదిలేడు.

"తూఁ.. మీ మొగలోళ్ళతంతే యింత. గింతంత బాధనిపించిన, గింతంత సంబురమనిపించినా తాగుడుకెగబడుతరు.. అయినా నీకేం బాధయ్యా.. లచ్చిమిదేవిలాంటి పెండ్లం, బంగారం లాంటి కొడుకులు, తినేంత తిండి. యింకెందుకు బాధ."

"గట్లంటున్నవా ! కానీ, మనసుకు తుర్తిలేకుంటే మిగిలేది బాధనే గదా !"

"అబ్బో .. బాధ. బాధ బాధని తెగ

★ స్త్రీ అంటే అసహ్యం చూపేవారూ, ప్రేమని తృణీకరించే వారూ, స్త్రీ సంబంధాన్ని అసహ్యమనేవారూ, స్త్రీని చవకచేస్తో కథలు రాసేవారూ వారందరూ స్త్రీ దొరకనివారో, స్త్రీని అదేపనిగా బావుకుని అనుభవించిన వారో అయి వుంటారు.

★ సంపూర్ణంగా సర్వనైతిక, గౌరవ స్వార్థ బంధనాలనూ త్యజించి, తెంచి, ప్రేమించంది స్త్రీ జీవితం అసంపూర్ణం అర్థవిహీనం.

— చలం

యిదైపోతున్నవ్‌గానీ, ఆ బాధేంటో మాకు సెప్పకూడదా !" అంటూ దీర్ఘం తీసింది సీతమ్మ. ఆ మాటనగానే రాజయ్యకు కొండంత ధైర్యమొచ్చింది. తన కోరికను చెబితే ఒప్పుకుంటుందేమోనన్న చిన్న ఆశ కూడా కలిగింది. అందుకే -

"నా బాధేంటో నీకు జెప్తే ఆర్చే దానివా !" అన్నాడు. సీతమ్మను కదిలించేందుకు

"నువ్వు సెప్పకనే పోతివి... ఆర్చేదానివా అని అనవడితివి". ఎటువైపో చూస్తూ అంది. ఆ మాటినగానే భయంతో, రక్తితో రాజయ్య నరలు జిల్లు మన్నాయి. యింతటి అవకాశం యిక మీదట రాదేమోనని కల్లు నిషా ధైర్యాన్ని నూరిపోస్తోంటే అరచేత గుండెను పట్టుకుని -

"సీతమ్మా.. నిన్నొముచ్చట అడగాలని ఎన్నట్నుంచో అనుకుంటున్న. కానీ, ఎప్పుడూ ధైర్నం (ధైర్యం) రాలేదు. ఆ మాట నా మనసుల్నే వుండి నన్నుగడిగడికి కల్వరపెడ్తూ పిచ్చోన్ని జేత్తంది. అందుకే యియ్యాల్ల ఎట్లైనా చెప్పాలని వచ్చినయిదినువుయినఏ సిత్తంతో ఆలోసిత్తవో ఏమో గానీ... " అంటూ ఆడాడు.

ఆమె అతన్నీ ఆదోలా చూస్తూ - "ఊఁ ఏం ముచ్చటో సెప్పు ... !" అంది.

సన్నని వణుకు పుడుతోంటే ప్రక్కనే వున్న రాముడి వైపుచూసాడు. అతడు ఆదమరిచి నిద్రపోతున్నట్టుగా గుడ్డి దీపపు వెలుతుర్లో ఏ కదలిక లేకుండా కట్రాటలా కనిపిస్తున్నాడు. అతడు నిద్రోలనే వున్నాడన్న నమ్మకం రాజయ్యలో కలిగిస్తోంటే - ఒంట్లోని బలాన్నంతా గొంతులోకి కూడదీసుకుని "సీతమ్మా ... నీ మీద నాకు కాయిస్సుయిందే (మనసు పడింది) !" అని సీతమ్మ కేసి చూశాడు. తన మాటకు కోపమో .. సిగ్గో ... ఏహ్యమో ... భయమో .. ఛీత్కారమో ... ! ఏదో లాంటి భావం ఆమె వదనంలో ప్రస్ఫుటమవుతుందని. కానీ, అలాంటిదేం కనిపించక నింపాదిగా వున్న సీతమ్మను చూస్తోంటే రాజయ్యకి యింకేదేదో అవసాగింది.

ఆమె అతన్నే తదేకంగా చూస్తూ - "ఊఁ... అయితే !" అంది.

"అయితే అంటే నేనేం జెప్తతే. ఏదన్నుంటే నువ్వే జెప్పాలి." సిగ్గుతో వగలు పోతూ అన్నాడు.

"నేనేం జెప్తతగానీ.. గింతేనా నువ్వు సెప్పేది." తాపీగా అంది.

సీతమ్మ తన లైనులోకి వస్తుందనే ఆనందం రాజయ్యని వివశున్నిచేస్తోంటే -" సత్తెపమాణకంగా సెప్తతున్న. అసలు నువ్వీ వూరికి కోడలుగా వచ్చినప్పుడే నీమీద పాన మననయింది నాకు. ఆ కొత్తలోనే ఈ మాట నీతో సెబ్దామనుకున్నా. కానీ, ఏం జెయ్యాలె ! నీ పెనిమిటి నా సోపతిగాడేనాయే. అందుకే బల్మీటికి యిది నా మనసుల్నే దాసుకున్న. నిన్ను సూసినప్పుడల్లా నా ప్రాణం తెగ యిదైయ్యేది. అయినా తమాయించు కునేటోన్ని. కానీ. వీడికి కళ్ళువోయి మంచాల వడ్డప్పట్నుంచి, నాలోని కోరిక యింకింత గట్టిగైంది. నువ్వేమో వయసులున్నవ్. వాడా పీన్గలాగ మంచాల్నే వడుంటుండు. నీకే దన్నయితే ఆర్చేటోడుగాదు తీర్చేటోడుగాదు. మీదికెలి నువ్వే ఆడికి ఊడిగం జేసి పెట్టాలే. నువ్విట్లనే వుంటే ఈ కట్టం నచ్చేదాక తీరది. ఆడ నుండి ఆలన పాలన నీకు దక్కది. గులాపువ్వసోంటి దానివి ఈ గడ్డి పర్కను పట్టుకొని ఎన్ని రోజులుంటవ్. నీ ఒడంతా ఊరికనే కట్టెలా ఎండిపోదా ? నీ బతుకంతా బుగ్గిపాలు కాదా ! ఆలోసించు .. అందుకే మనమొక్కడికైన ఎల్లిపోయి సుఖంగా బతుకుదాం. నిన్ను పువ్వుల్లో బెట్టి సూసుకుంట సీతమ్మా.. ఏమంటావ్ ?" తనకు తెలీకుండానే ఏదేదో వాగేసి ఆత్రంతో సీతమ్మవైపు చూశాడు.

అది వినగానే చెప్పుదీసుకుని ఎడాపెడా నాలుగు వాయించాలన్న కోపమొచ్చింది సీతమ్మకు. కానీ, "మన ఆవేశం ఎదుటి వారి అహాన్ని రెచ్చగొడుతుందని" తెలిసి, తన కోపాన్నంత దిగమింగుకుని పైకి ఓ నవ్వు నవ్వింది. ఆ నవ్వులో నిస్సహాయత, నిర్జీవం దాగివుందని తెలుసుకోలేని రాజయ్య సిగ్గుతో, మెలికలు తిరిగిపోతూ -" నాకు దెల్సు. నువ్వొప్పుకుంటవనీ -" నవ్వుతూ అన్నాడు. "నువ్వు గిసొంటోవని అస్సలనుకోలేదు బావా !"

# సాహిత్య ప్రయోజనం కోసం 'సీమ సాహితి'

ఇవాళ ఆధునిక భావ చైతన్యంతో విలసిల్లుతున్న ప్రాంతం రాయలసీమ. ఇక్కడి జీవన సంఘర్షణలోంచి, వివిధరంగాల బతుకు పోరాటాల్లోంచి ఎందరో రచయితలు వస్తున్నారు. తెలుగు సాహిత్యానికి జవజీవాల నందిస్తున్నారు. అలాంటి సజీవ కోణాన్ని ఆవిష్కరించే సాహిత్యసామాజిక మాసపత్రిక 'సీమసాహితి'

సీమ ప్రజల అనంత వేదనామయ జీవితం పట్ల ఆర్తితో, మమేకతతో పెన్నేటిపాట అనే అద్భుత కావ్యాన్ని సృష్టించిన విద్వాన్ విశ్వంతో సీమ సాహితి ప్రారంభ సంచిక అంకితమవ్వడం సందర్భోచితంగా వుంది. డాక్టర్ దాశరథి, ఏటుకూరి బలరామ మూర్తి, ఎం.ఎ.రెడ్డి, మిక్కిలినేని, మహీధర, భూమన్ విశ్వంగారి గురించి రాసిన వ్యాసాలు సాహిత్య సామాజిక తాత్వికతని ఆవిష్కరించాయి. మిగిలిన వ్యాసాలు రాయల సీమ భాషా సాహిత్యాలలో కొత్తగా వెలుగు చూస్తున్న అంశాలను, కోణాలను విశ్లేషించాయి. కవితాసీమలో ప్రచురించిన కవితలు ఆర్ద్రంగా వున్నాయి. ఒకనాటి సీమకథ శీర్షిక పాతరచనలలో సీమతనం పుట్టిపడే వాటిని ఎంపిక చేసి ప్రచురించాలన్న ఆలోచన బాగుంది. ఆయా కాలాలలో రాయలసీమ సామాజిక సాహిత్య సంబంధాలను గుర్తించడానికి ఈ ప్రయత్నం వుపయోగపడ్తుంది. 'సీమసాహితి' ఒక ప్రయోజనకరమైన కృషి ఈ కృషిని కాపాడు కోవాల్సిన బాధ్యత ఇప్పటి మేధావులకు వుంది. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ప్రధాన సంపాద కులుగా వెలువడుతున్న ఈ పత్రిక వెల 10 రూపాయలు, ప్రతులకు, మేనేజర్ 2-428-88 ఎ బాలాజి కాంప్లెక్స్, నంద్యాల 518501.

సాధ్యమయినంత సౌమ్యంగా అని అతని వైపు చూసింది. ఆ మాటలకు అతనిలోని నవ్వు ఒక్కసారిగా ఆగిపోయింది.

"నీతాన గింత షీడగతి (చెడ్డ) బుద్ధుందని నెనెప్పుడనుకోలే. ఆడది గింతంత మంచిగ మాట్లాడుతే సాలూ.. మీ మొగోళ్లంతా గందుకే అనుకుంటారు. అయినా అది మీ పొరుపాటు గాదులే ! ఒక్కతానలేని మీ మనుసుల తప్పు. అండ్ల నువ్వు కూడా ఒకడివనుకోలేదు. మొగోల్లకు గిసోంటి బుద్ధులుంటయనే నేనెవ్వల్తోని మాట్లాడ. నీతోని గూడా మాట్లాడే దాన్ని కాదు. కానీ, మాకు కట్టమచ్చినపుడు మమ్మల్ని అర్సుకుని, తాపతాకు మా యింటికొచ్చి మా సాధక బాధకాల గురించి మాట్లాడుతింటే ఎవ్వలూ లేని మాకు ఓ దగ్గరోడున్నాడని సంబురపడ్డా. ఆ సంబురంతోనే మాలో ఒకడివని నమ్మి మనసు విప్పి మాట్లాడిన ఆ మాట్లాడిన గింతంతసేపైనా భాదలన్నీ మర్సిపోయి నిమ్మలంగుండేదాన్ని. మా ఆయన (భర్త) అప్పుడప్పుడు అన్నడు గూడా ! "అన్తోని గంతగనం నవ్వుతా తుళ్ళుతా మాట్లాడుతాంటే బయిటోల్లు ఏమనుకుంటరే" అని నేను లెక్కసెయ్యలే ! బయిటోల్లకంటే ఎక్కువ నీ దగ్గర్నే గింత రోత బుద్ధి .. ఛీ .... ఛీ.. తల్సుకుంటెనే పెయ్యంత జిల జలమంటుంది. అసలు నాలో మాములు ఆడది గాక ఓ సెల్లె కనిపియ్యలే దానయ్యా...." దీనంగా అని అతని వైపు చూసింది.

రాజయ్య ముఖంలో రంగులు ఎప్పుడో మారిపోయాయి. కల్లు తాలూకు నిషా పూర్తిగా దిగిపోయింది. అవమానంతో తల వేలాడేశాడు.

"నన్నెక్కడికో తీసుకపోయి పువ్వుల్లబెట్టి సుఖంగా సూత్తనంటనవ్‌గానీ, అదేందో యిక్కడున్న నీ వోళ్లనే సూత్తేంది. నువ్వు సోకుల వడి మంది మీద కాయిను వడంగనే అయిపోతదనుకుంటున్నవా ! అదే . నీ పెండ్లమ్మీద కాయిను పోయిందా ! అదే మన్న మనల్దా, ముడిగిదా ! మంచి మంచి చీరలు, రైకలు కడితే చుక్కలాగుంటది. అది సాతగాదు. ఎందుకయ్యా ! కాల్జేత పిల్లలున్నారు. బతుకు దెరువు ముచ్చటుండలేగానీ, గిసోంటి బరిదెగించన ముచ్చట్లా ..! యిప్పుడు నువ్వున్న జాగల వేరోడైతేనా సెప్పుతో కొట్టేదాన్ని. ఏదో యిన్ని రోజులు మా అండ్ల మెదిలినోడివని ఊరుకున్న. యివ్వాడు నిన్ను జూత్తే ఏమనిపిత్తందో ఎరికేనా .. కోపమత్తలేదు గానీ.. నీ నిజరూపానికి, యిన్ని రోజులు నిన్ను గుడ్డిగ నమ్మిన నామీద నాకే" కంపు కొత్తంది. నువ్వేమన్నావ్? నా పెనిమిటి గడ్డివర్క సోంటడని కదూ .. నిజమే. మరీ నువ్వు బుర్దల బొర్రె పందివి కాదా ! వాడు గుడ్డోడే కావచ్చు. సాతగాక మంచాల్నే పంటండు గావచ్చు. కానీ, నీ లెక్క నీతిమాలినోడు గాదు. యాదింతుంచుకో ! వాడు నీకు గడ్డివర్క లెక్కనే కనిపిత్తండు గావచ్చు. కానీ, వాడు నా పెనిమిటి. వాడు నా యింటి ముందట వదేసిన గడ్డిపార (పలుగు) సోంటోడు. అది దాటి నన్ను కదిలియ్యాలంటే ఏ మొగోని తరం గాదు. నీయసోంటే లత్కోరోనికి తప్ప. పెనిమిటి యిలువ అంతుంటది. యిప్పుడు వాన్ని లేపి ఈ యిసయం జెప్పితే నిన్నేం జెయ్యాల్నో అది జేత్తడు. కానీ, నువ్వు గిసోంటోనివని తెలిత్తే నాకే రోతవుద్దంది. అసోంటిది సిన్నప్పట్నుంచి నీతోని సోపతిజేసిన ఆడికి తెలిత్తే యింకెంత యిద్దైతడూ .. అందుకే నువ్వింకోసారి యిటాంకెల కనిపియ్యకూ. నీ ముఖం కూడా సూపియ్యకు. . పో... " అంటూ రాజయ్యకు బయటి దారిని చూపించింది. ఆమెలోని కోపాన్ని ఎంత నిగ్రహించుకున్నా ఆగడం లేదు.

అప్పటికే కళ్ళనిండా కన్నీరు నింపుకున్న రాజయ్య నిర్జీవంగా లేచి బయటకు వెళ్ళసాగాడు.

"యిగో మాట. నువు మంది పెండ్లాల మీద మోజు పడితే - నీ పెండ్లమ్మీద మోజు పడెటోడు యింకోడుంటాడు. అట్లగాకుంట జూసుకో.. అదే నిజమైన "మగతనం". అంటూ వెళ్తోన్న రాజయ్య ఎగిరిపాటు మీద దెబ్బకొట్టింది సీతమ్మ.

యిందాకటి మాటల కంటే ఈ ఒక్కమాటే తన వ్యక్తిత్వం మీద చురక పెట్టినట్టుగా అనిపించిందతనికి. అందులో అంతరార్థంగా దాగివున్న ఓ నిజం అతని మనసును సూటిగా తాకింది. అంతే స్థిరంగా యింటి వైపు నడవసాగాడు.

యిన్నాల్లు రత్న మనుకున్నది 'రాయే' అని తెలిసి వరకు ఆ నిజాన్ని యింకా జీర్ణించుకోలేక పోతోంది సీతమ్మ. కానీ, ఎన్నటికున్నా తప్పని ఓ తుఫాన్నుండి యిప్పుడే బయట పడ్డందుకు తృప్తి చెందుతూ గడాంచలో వాలబోతోంటే - రాముడి ఏడుపు సన్నగా వినరాసాగింది. దబ్బున అతన్ని చేరి "ఏమయిందయ్యా .. ఎందుకీ ఏడుపూ ..." అంటూ ఆత్రంగా అతని చెక్కిల్లమీద తాత్సారం చేస్తోన్న కన్నీళ్ళని తుడించింది.

సీతమ్మ చేతిని అలాగే అదుముకుని "సీతమ్మా... నేనెంత అదురుట్టు (అదృష్ట) వంతున్నే..." అన్నాడు. గుడ్డిదీపపు వెలుతుర్లో, యిదీ అని తెలీని ఏదో ఆనందం అతని వదనంలో కనిపిస్తోంటే .. "ఎందుకయ్యా !" గారంగా అని అతని తలని నిమరసాగింది.

"నిజమేనే ...! ఆయాల్ల నువ్వు నా పెండ్లాని వైనందుకు సంబురవడ్డాను. యియ్యాల్ల నేను నీ మొగున్నైనందుకు గర్వపడుతున్నాను" అని కనిపించని కళ్ళల్లో యినికి పోనీ కన్నీళ్ళని వక్క బట్టతో అదుముకున్నాడు.

యిప్పటివరకూ జరిగిన సంభాషణ అతను విన్నాడని, అతని మాటలు తీరు చెప్తోంటే నిశ్శబ్దంగా అతన్నే చూడసాగింది సీతమ్మ.

"యిన్ని రోజులు నీతో సంసారం జేసి కూడా నీ గుణం తెల్సుకోక అఖరికి అపార్థమే జేసుకున్న. నన్ను చ్చమించవూ .... !" అని ఆమె చేతిని తన నుదురికి అదిమి పట్టుకున్నాడు.

వెలితిగా ఓ నవ్వు నవ్వింది సీతమ్మ. "ఆ నవ్వులో మనసు వడటం, అను మానించడం (మొగుడి) మగాడికే చెల్లూ ... !" అనే అంతరార్థం దోత్యకమవుతోంది.

> నిర్వ్యాజమైన స్నేహం వుంటేనే గానీ, స్వచ్ఛమైన హృదయాలు వుంటేనే గాని, మధురమైన లేఖలు పుట్టవు.
>
> – చలం